# ఆశ్చర్యపడిన ఆత్మ

మూలం :
సిసెలీ హామిల్టన్

అనువాదం :
"శైర"

జీవించి ఉన్నరోజుల్లో, యీ ఆత్మ ప్రముఖమైన వ్యక్తి. ప్రత్యేక సమయాల్లో, ఆయన విదేశాలనుసందర్శించినపుడు, జెండాలువూపుతూ, వినాదాలిస్తూ, బాండు మేళాలతో స్వాగతం చెప్ప బడుతూండేది. మామూలురోజుల్లోకూడా, ఆయన మొగంకనపడితే చాలు, అందరూ వంగి నమస్కారాలు చేసేవారు. సైనికులు వందనం సమర్పిస్తూ బారులుతీర్చి నిలబడేవారు. ఆయన చెప్పిందల్లా అందరూ విధిగా అంగీకరించేవారు. నోటివెంట ఆజ్ఞరావటమే తడవు, ఆపనిపూర్తయి పోయేది. పైగా, ఆయన అనాలేగాని, సైనిక సమూహం, గుర్రపుదళాలు, ఫిరంగులు ముందుకు సాగిపోయేవి. జీవితకాలంలో ఆయన యిలా చాలాసార్లు అన్నాడు. సైనిక సమూహం, గుర్రపు దళాలు, ఫిరంగులు ముందుకు కదిలి ఘనకార్యాన్ని సాధించాయి. పర్యవసానంగా పొరుగురాజ్యపు పెద్ద పెద్ద భూఖండాలు తెగిపోయి, సరిహద్దులే మారి పోయాయ్. ప్రపంచంలో విద్యాశాఖాధికారులు కొత్తదేశపు పటాలు తయారు చేయవలసిన అవ సరం ఏర్పడింది. ఆవిధంగా వారికి ఖర్చు తగిలింది. "ఆయనకు జబ్బుగా వుంది ... చనిపోతా డేమో" అన్న వార్త వ్యాపించటంతోనే దేశదేశాల, వివిధ భాషల జర్నలిస్టులు, లావుపాటి పాత ఫైళ్లను తమతమ కార్యాలయాల్లో తిరగవేయటం ప్రారం భించారు. ఆయన వంశం, ఆకారం, దిగ్విజయాలు జయాలు, ప్రేమకలాపాలు, ఆయనచేసిన మంచి పనులు — అన్నీ వరుసగా వ్రాసుకోవటం మొద లెట్టారు. ఆయన ప్రాముఖ్యత యింత గొప్పగా ఉందన్నమాట. ఆయన బ్రతకటం కష్టమనీ, అంత్యసమయం దగ్గరకు వచ్చిందనీ, కబురు తెలియగానే. పత్రికలు ఆయన్ని పొగడుతూ, విమర్శిస్తూ ప్రకటించటానికి సన్నాహాలన్నీచేసు కొన్నాయ్. ప్రజలకు తెలిసేట్టుగా పెద్దపెద్ద పోస్టర్లు కూడా సిద్ధపరచి ఉంచారు. ఆయన జీవితపు అంతిమయాత్రకు, దేశంలోని వివిధ ప్రదేశాలనుంచి, తక్కువరేట్లకు స్పెషల్ రైళ్లు ఏర్పాటుచేయ బడ్డాయ్. ఆ అంతిమయాత్రలో, ఇక రాజులు, దేశదేశాల రాయబారులు, సేనాధి పతులు పాల్గొన్నారు. ఈయాత్రవెళ్లిన వీధు లన్నీ నల్లగా కనిపించాయ్ . . . వాయిద్యాలు మందస్థాయిలో మార్మోగాయ్. . .

ప్రజాపాలకుడుగా,ఆయన తన జీవితకాలంలో ఒంటరి తనాన్ని చాలా తక్కువగా తెలుసుకున్నాడు. కాని తన తోటి జీవులలాగానే, మృత్యులోకానికి ఒంటరిగానే ప్రయాణం చేశాడు. మృత్యుద్వారం దగ్గర, వినయం, విధేయత లేకుండాపోయాయ్.. కాని ఆయన శరీరంలో వూపిరి ఉన్నంతవరకూ పరిచారికలు ఆజ్ఞలను పరిపాలించటానికి,చుట్టూ నిలబడే ఉన్నారు.... ఆజ్ఞలు మాత్రం వెలువడలేదు.ఆయనకళ్లు,జ్యోతుల్లా వెలుగుతూ, చేతి వేళ్లు బలహీనంగా పట్టుకుంటున్నప్పుడు కూడా, ఆయన పాలించటానికి ముక్కున్నవ్యక్తిలా భావించి, చుట్టుప్రక్కలున్న వాళ్లు చెవిలోనెమ్మ దిగా చెప్పేటప్పుడు కూడా భయ భక్తులతో ప్రవర్తించారు. ఆయనమనస్సు నిర్మలంగానే ఉంది—కాని అంత్య ఘడియలు సమీపించాయ్. తన మంత్రులతో సంప్రదిస్తున్నప్పుడు సైనికు లతో కలిసి స్వారీచేస్తున్నప్పుడు అన్నట్టుగానే, ఆయన్ని 'ప్రభూ'అని ఎవరో పిలిచారు.ఈసమ యంలోఆమాటల్లోని వ్యంగ్యం ఆయనకు తెలి సింది. ఆదొక వెక్కిరింపు—ఇష్టాను సారం శరీరం ప్రవర్తించటం మానివేసింది. నాలుక మాటల్ని ఉచ్చరించటంలేదు. కంటిరెప్పలు విడపటంలేదు. ఆ స్థితిలో ఉన్న మహారాజుకు యీపిలుపు అవ హేళన.

అర్ధరాత్రి గడిచాక కొద్ది నిమిషాలకు ఆయన చనిపోయాడు. కొట్టొచ్చినట్టుగా నల్లటి అంచులుగల, అధికార పత్రం, తెల్లవారేసరికి వెలువడింది. దానిలో మహారాజుగారి అంత్యం. 12—7 గంటల రాత్రికి జరిగిందని, ప్రశాం తంగా, ఏబాధా లేకుండా పరమపదించారని తెలియ చేయబడింది. అధికార వార్తనుంచి అంతకంటె ఆశించదగినది మరేంలేదు. ఆయ నకుపూర్తిగా స్పృహతప్పిపోయే ముందు, ప్రశాం తతకు బదులు, మొగంలో భయం కనిపించిందని ప్రజలకు అధికార వార్తద్వారా వెల్లడించటం అంత మంచిపనికాదు. తేటతెల్లమైన చిహ్నాలు మార్చిచెప్పటానికి కూడా సాధ్యంకానివి—ఆయన భయంతో కంపించిపోయాడు. దానితో సందే హం లేదు. తనునుంచి జారిపోతున్న ప్రాణాన్ని దైన్యంగా పట్టుకుని ప్రేళ్లాడాడు. ఒక జాతిని చాలాసార్లు యుద్ధంలోకి దింపి, వేలాది యువ కులు చనిపోతూండగా చూసిన వ్యక్తి, తనవంతు వచ్చేసరికి చావంటే వణికిపోయాడు. ఈరెండు విషయాలలో చాలా సన్నిహితత్వం ఉందని, ఆయన అంతరంగికులు కూడా అనేవారు. తన దిగ్విజయాలపట్ల మహారాజ వైఖరి, ఆరోగ్యం చెడటంతోనే మారిందని గుసగుసలాడారు. ఇదివరకులాగా దిగ్విజయాలపట్ల గర్వించటం, తన సామ్రాజ్యాన్ని విస్తరించటం, తన సైనికుల సాహస కార్యాల విషయంలో ప్రశంసించటం తగ్గిపోయింది. ఆయన జీవితపు చివరి రోజుల్లో గతంలో చేసిన యుద్ధాలు, రక్తపాతంపట్ల పశ్చాత్తాపం, ఆయన పెదవులనుంచి వెలువ డింది. అంతరంగా ఆఖరి రోజుల్లో పశ్చా త్తాపం వచ్చాడు.

ఏదిఏమైనా, స్పృహతో ఉన్న ఆయన జీవి తపు చివరిక్షణాలు ప్రశాంతంగా గడవలేదు. అందరూ దిగజారి పోతున్నాడనుకున్నారు. కాని ఆయన మేల్కొన్నాడు. చావంటే భయం వ్యక్త మయింది. ఆయన చూపు మందంగాలేదు. ఒక్కసారిగా వెలుగొంది మానవుడి నుంచి చివరి సారిగా సహాయాన్ని అర్థించాయ్. తనప్రక్క చుట్టూ ఉన్నవారి నుద్దేశించి ఆయన కళ్ళు ఎవరి తర్వాత మరొకర్ని సహాయాన్ని కోరాయ్. తప్పి పోతున్న నాడిని చూస్తున్న డాక్టరు నుంచి, తన వారసుడైన కుమారుని వైపు ఆయన దృష్టి మళ్ళింది. రాజదుస్తులు ధరించి, నిటారుగా కుమారుడు నిలబడి ఉన్నాడు. వెలుగు అతని పైనుంచి పడుతోంది. మహారాజు దృష్టి, కోశాధి కారి, సేనానాయకునిమీద పడింది. సేనా నాయకుని కన్నీరు అతని దుస్తులపైగల పతకాల మీద పడుతోంది. మహారాజు చూపు చివరకు మతగురువుమీద పడి నిలిచిపోయింది. ఆ అర్థ విహీనమైన చూపు . . . వాసి అర్థం స్పష్టంగా తెలిసిపోయింది. మతగురువు చనిపోతున్న వ్యక్తి ప్రక్కనే వంగి ఆఖరిసారి పెదవుల నుంచి వెల్వడే సందేశం కోసం ఎదురు చూశాడు. పెద వులు కదిలినా, వాటినుంచి వెల్వడిన శబ్దం వినబడనేలేదు. చెప్పిందేమిటో, తెలియకుండా పోయింది. కాటికి కాళ్ళుచాచుకొని కూర్చున్నాడు. ప్రాణికోటితో మాట్లాడేశక్తిని కోల్పోయాడు. శరీరాన్ని వదిలి వెళ్లిపోతున్న ఆత్మనుద్దేశించి, మతగురువు చివరి ప్రార్థనను ఆయన విన్నాడో లేదో కూడా తెలియదు. మోక్షప్రాప్తి కోసం చేసిన సౌంజ్ఞలను, కళ్లతోచూసి తెలుసుకునే శక్తిపోయేలోగా, ఆయన చూసి ఉంటాడన్న నమ్మకం కూడా లేదు. శాశ్వతంగా కళ్లుమూ శాడు. యుద్ధాలను నిర్వహించిన ప్రభువుల జీవం, గంట, రెండు గంటల వరకున్నా, ఆయన మాట్లాడటం కాని, తెలివిగా ఉన్నట్టుగా సూచిం

చలించాలని చేయలేదు. ప్రశాంతతను కోరిన ఆత్మకు అది లభ్యమయిందని, నిర్ధారించి ఆయన చుట్టూ ఉన్న వారుకూడా చెప్పలేకపోయారు.

నిజానికి యుద్ధాలు చేసిన ప్రభువు ఆత్మకు ప్రశాంతత లేకుండాపోయింది. జీవం ఉండగా ఆయన భావాలు, మోక్షం — దానికోసం ఏమి చూడవలసి కాదు. క్రుంగిపోతున్న ఆయన ఆలోచన నుంచి అవి తొందరగా మాయమైపోయి పోతున్నాయి. వెనకటి యుద్ధ రంగాలకు స్థానాన్ని ఇచ్చాయి. . . . .మునకలైపోయిన దృశ్యాలు. . .బాధను సూచించే సంఘటనల అనుభూతి. . .క్రూరత్వం. . .ఆయన చెవుల్లో ధ్వని క్రమేపీ పెద్దదయింది. అది బాకాల చప్పుడు, గుర్రపు డెక్కల ధ్వనిగా మారింది. ఆయన కళ్ళముందున్న మంచుతెర పొరలను నుంచి వచ్చిన పొగ. . .దానిలో నుంచి, పెద్ద గుర్రపు దళం ఒక్కసారిగా బయలుదేరింది. హోరాహోరి పోరాడుతున్న గుర్రపు దళం కాదు. చెల్లాచెదరై పారిపోతున్నట్టుగా ఉంది. భయపడిపోయిన గుర్రాలు. త్రాగిన వాళ్ళమాదిరిగా జీనులమీద ఊగుతున్న రౌతులు. . .ఎప్పుడు పోయి, ఎప్పటివో, గుర్రాలమీద నుంచి క్రింద బడి, నేలమీద దొర్లుతున్నారు. నేల ముక్కముక్కలుగా నరికి పడుతూ, . . .అ గుర్రపు దళం కనబడింది. . .ఆయన్ని చూడటం ఒక శైలు ప్రక్కన పడిన పెట్టెలు. . .ఎన్నో పెట్టెలతో ఒక శైలు నిలబడి ఉన్నట్టుగా కనిపించింది. యుద్ధరంగాలలో ఉపయోగించే మందుగుండు. నెత్తురులో మునిగి తేలుతున్న వాళ్ళని ఒకచోటికి చేర్చి ఆ శైలు పెట్టెల్లోకి చేరుస్తున్నారు. శైలుపెట్టెల ప్రక్కన నిలబడి తను యుద్ధాన్ని చూస్తున్నాడు. శైలుపెట్టెల కేసి చూశాడు. శైలుపెట్టెలకు చివరంటూ లేనట్లు కనబడింది. రెండవ ప్రక్కకు తిరిగి చూశాడు. గాయపడిన వారిని మోసుకువస్తున్న వారిదారుకు అంతం అంటూ కనబడలేదు. దూరాన ఆకాశం భూమిని తాకుతున్న అంచువరకు, ఆ బారు ఉంది పొడుగు బారుగా కనపడింది. వాళ్ళ అసలు కదులుతున్నట్లు లేదు. క్షితిజానికి అవతల కూడా ఆ బారు ఉన్నట్లే ఉంది. ఇంకా వాళ్ళువస్తూనే ఉన్నారు. ఆయన నిస్సహాయుడై, మృత్యువు దృష్టిని నిశితంచేసేవరకు వారిని చూస్తూనే ఉన్నాడు. డాక్టరు చేతిని పట్టుకుని, నాడిని చూసేవరకు. ఆ గాయపడిన వారితోనే ఉన్నాడు. నిండుగా విగ్రహంలాగా నిలబడి ఉన్న యువరాజు వైపు చూసి డాక్టరు పెదవి విరిచాడు. మతగురువు మోకరిల్లి ఒకప్పుడు రాజైన ఆ వ్యక్తి ఆత్మశాంతికోసం ప్రార్థన చేశాడు.

మొదట్లో అదంతా చీకటి. . .కటిక చీకటి. నిస్సహాయత నిద్రమత్తు. . .కాని తిరిగి దృష్టికి స్పష్టమయ్యేసరికి ఆయన ఆత్మగా మారిపోయాడు. ఆమార్పు ఆయనకు తెలుసు.

కొన్ని ఆత్మలు తమ కార్యకలాపాలను, ఒక రకపు తప్పుడభిప్రాయంతో ప్రారంభిస్తాయని కొంత మంది అంటారు. మానవ శరీరాన్ని కోల్పోయినా మస్తిష్క విషయాన్ని మరచిపోయి ఆ శరీరంలో రక్తమాంసాలతో ఉన్నప్పటి మాదిరిగానే యీ ఆత్మలు ఇహలోక సంబంధ పరిసరాలలో మసలుతూంటాయి. ఈ సందర్భంలో అటువంటి ప్రథమ పొరబాటేమీ లేదు. సహజమైనది కాని, కావలాకాసే సైనికుడు, పరిచారకుడు ఎవ్వరూ లేరన్న విషయమే. నూతన పరిసరాలలో తిరిగి తానుకళ్ళు తెరచినట్టుగా, ఆ భూలోకపు మహారాజుకు తెలిసేటట్లు చేసింది. కళ్ళు తెరచి చూశాడు. . .మిథ్యాపొరావరణం. . .కనబడీ కనబడని భూమి. . .అది మంచులా కరిగిపోతోంది. ఆ పరిస్థితుల్లో నిస్పృహతో దిగజారిపోవటంలో వింతలేదు. పరిసరాలు ఉత్సాహజనకంగా లేవు. అవి కనబడేటట్లు చేసిన వెలుతురు మందంగా క్షీణదశలో ఉంది. సూర్యుడు కాని, చంద్రుడు కాని ఎక్కడా కనబడటంలేదు. ఆ వెలుతురు ఎక్కడినుంచి వస్తోందో అంతుపట్టకుండా ఉంది. ఇది చనిపోయినవారి ఆత్మలు చేరుకునే చోటని అప్పుడు అనుకున్నాడు. దానిని చూసిన కొద్దీ అదేం అంతగా బాగున్నట్టు కనబడలేదు. ఏమంత పెద్దగా ఆలోచించకుండానే, ఈ ప్రదేశం అగ్రభాగం నాదయుంటే చనిపోయిన వారి ఆత్మలు కోట్లకొద్దీ నివసించటానికి చాలిన ఖాళీగా ఆయనకు తోచింది. బహుశా నరకమేమో. . .అలా అనుకోవటానికి కూడా భయం వేసింది. తను వదిలివెళ్ళి వచ్చిన ప్రపంచాన్ని తలుచుకొని మాజీ చక్రవర్తి నిరాశచెందాడు. తనచుట్టూ ఆవరించి ఉన్న మంచుపొరను తదేక ధ్యానంతో చూడటం మొదలుపెట్టాడు. ఒంటరితనంతో బంగారుపంజరం తన స్వంత లోకమైపోయింది. నిశితపెడుతున్న ఆత్మ తన భవిష్యత్తును తలుచుకొని గజగజ వణికి పోయింది. ఒక సమయంలో తను దేవుడు, మానవులు కూడా మరచిపోయినట్టుగా ఉంటే బాగుండునని కూడా ఆయనకు అనిపించింది. మరుక్షణంలో వణికిపోయాడు. భవిష్యత్ తెలిసి అది దుఃఖకరంగా ఉంటుందేమో అనే భయంతో క్రుంగిపోయాడు. తెలియకుండా ఉంటేనే మంచిదనిపించింది కూడా. . .

అసలిలా ఎంతసేపుందో తెలియదు కాని ఒక్కసారిగా తను యీ లోకంలో ఒంటరిగా లేనట్లు తోచింది. కొద్ది క్షణాల క్రితం. కదిలిపోతున్న మంచుతెరగా తను చూసింది ఒక ఆకారాన్ని తాల్చుతోంది. ఆ మంచుపొర వెలుగులో ఒక ఆకారంగా కనబడింది. మొదట్లో దానిని చూసి ప్రాణదాతను వెళ్ళగొడుతోంది అనుకున్నాడు. కాని సౌమ్యత కనబడే పరికిణ్ణి అతని హృదయం ఏదో గుర్తించింది. శూన్యంలో ఎదురుతున్న ఆ ఆకారంలో క్రూరత్వం ఏకోశానాలేదు. క్రింద ఉన్న లోకంవైపు దృష్టి నిలిపి చూస్తోంది. ఎదురుగా ఉన్న ఆ వ్యక్తి సమ్మోహనంగా ఆహ్వానిస్తున్నదా అన్నట్లుగా చేతులు చాచింది. ఆ ఆహ్వానంలో మార్దవం ప్రేమ ఉట్టిపడుతున్నాయి. ప్రేమతో తన ఆప్తులను పిలుస్తున్నట్లుంది.

"తప్పకుండా దేవదూత "అయి ఉంటుంది" అని అనుకుంది. క్రొత్తగా రూపం దాల్చిన ఆత్మ "ఐతే నన్ను శపించి స్వర్గాన్నుంచి దూరంగా నెట్టివేయరన్నమాట" కొంచెం విశ్రాంతి పొంది దేవదూత దగ్గరకు చేరి పలుకరించింది. క్రొత్తగా యీపరిసరాలలోకి వచ్చిన ఆత్మకు, సలహాయిచ్చి మార్గం చూపమని కోరింది.

తల యిటువైపు త్రిప్పకుండానే "హుష్" అంది దేవదూత. "ఇప్పుడుకాదు...విన్ను ఆత్మా! నేను చాలా తొందర పనిలో ఉన్నా...నీకు కనపడటంలేదూ...నన్ను విసిగించకు"

ఆ ఆకారపు కళ్ళు, చేతుల మాదిరిగానే క్రింది వైపుకు చూస్తున్నాయి. ఏదో ఒకదానిని పరీక్షగా చూస్తున్నాయి. ఆత్మకు మాత్రం సంద్రంగా తిరుగులాడుతున్న మంచుపొర కనిపించింది...దేవదూత దృష్టిని వెంబడించి తను కూడా చూసింది ఆత్మ. కొంచెం కొంచెంగా మంచుపొర పల్చబడి, దగ్గరలో ఉన్నట్లుండి, దూరాన ఆకుపచ్చటిభూమి కనపడింది. ఎప్పుడూ తనెరుగున్న ఆకుపచ్చటి ఆహ్లాద కరమైన భూమి. ఈ క్రొత్త ప్రపంచంలో ఉన్న ఆత్మ, ఆ భూమికోసం మధన పడింది. పచ్చటి సర్వత్రపు పాలు. సూర్యుని వెలుతురులో, మెత్తటి గడ్డితో నిండి ఉంది. ఆ భూమి కనపడగానే ఆత్మ చూసిందంతా అదే...తర్వాత దేవదూత చూస్తున్న వైపు చూసి, ఇంతసేపు పరీక్షగా చూస్తున్నదానిని తనూ చూసింది ఆత్మ. కనిపించింది పచ్చికపు పాలు. దానిమీది మెత్తటి గడ్డి మాత్రమే కాదు. దానిమీద జరుగుతున్న ఒక ఘోరదృశ్యం.

ఈ ఆత్మ మానవలోకంలో ఉన్నప్పుడు

పుస్తక ప్రియులకై ప్రత్యేక
టపా బంట్రోతు

ఇంటింటా స్వంత
గ్రంథాలయం

ప్రణాళిక చందాదారుల ఉత్తరాల ఒత్తిడికి తట్టుకోలేక సికిందరాబాదు పెద్దపోస్టాఫీసువారు శరవేగంగా వచ్చిన ఉత్తరాల బట్వాడాకు అదనంగా క్రొత్త సిబ్బందిని పెట్టవలసి వచ్చింది.

ఆశ్చర్యమేముంది ? ఇంత ఉదారమైన పథకంతో ఇదివరకెన్నడైనా పుస్తకప్రియులకు పుస్తకాలిస్తున్న వారేరి ?

ఈ ప్రణాళికను గురించి * 32, 33 పేజీలోని వివరాలు చదవండి. మీ యింటిలో మీరే తీర్మానించుకోండి.

దానికి భూతదయ ఎక్కువగా ఉండేదని అనేవారు ఎంతోమంది సైనికులను యుద్ధానికి పంపి, భయంకరమైన యుద్ధరంగాలను చూసిన వ్యక్తి లేడిని కాని, చిన్న పావురాన్ని కాని చంపటానికి వెనుదీసేవాడు. అటువంటి వ్యక్తి యిప్పుడు యీ దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా వణికి పోయాడు. చిన్న కుందేలు భయంతో కదల లేకుండా ఉంది. నల్లటి జంతువు దానిని చంపటానికి చుట్టూ తిరుగుతోంది. పచ్చటి గడ్డిమీదకుందేలు చుట్టూ ప్రదక్షిణంచేస్తోంది. కుందేలు దీనంగా ఏడుస్తోంది.

"దానిని రక్షించు" దయతో ఒక్కసారిగా అరిచింది ఆత్మ. "దేవదూతా. . . .ఆ చిన్ని కుందేలును కాపాడు" ఈ కోరికను దేవదూత ఏమీ పాటించలేదు. ఆ నల్లటి జంతువు గుండ్రంగా తిరుగుతూ కుందేలును సమీపిస్తోంది. చెవులను రిక్కించి, కదలకుండా కుందేలు మృత్యువులాంటి ఆ జంతువు నోటివైపే చూస్తోంది. దాని ఆర్తనాదం కూడా ఒక్కసారిగా ఆగిపోయింది...దేవదూత ముందుకు వంగి మరీ శ్రద్ధగా చూస్తోంది.

ఆ ఘోరదృశ్యాన్ని "చూడలేను" అంటూ ఆత్మ తల ప్రక్కకు త్రిప్పుకుంది. కాని దేవదూత. . .(కానట్టుంది). . .బాగా చూద్దామని యింకా ముందుకు వంగింది. ఆ దృశ్యం దేవదూతకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. నిజంగా దేవదూతేనా అని సందేహం కల్గింది ఆత్మకు. నల్లటి జంతువు కుందేలు చుట్టూ తిరుగుతూంటే, దేవదూత కళ్ళు దానిని వెన్నంటి చూస్తున్నాయ్. ఎప్పుడు ఆ జంతువు కుందేలు మీదకు దూకి ఆ ఘోరకార్యాన్ని పూర్తిచేస్తుందా చూద్దామా అన్నట్లుగా దేవదూత కనపడింది.

దేవదూత మొగం ఒక్కసారిగా ఆనందంతో వికసించింది. ఆత్మ చూసింది . . . నల్లటి జంతువు ఆడిన ఆట పూర్తయింది. కుందేలు కంఠంలో తన పళ్ళను గ్రుచ్చి ఆ జంతువు నెత్తురు త్రాగుతోంది. దేవదూత మొగంలోని ఆనందాన్ని చూసి, ఆత్మ భయంతో, వెనక్కు తిరిగి పారిపోయింది.

"దేవదూత కాదు. . .దెయ్యం" అంది ఆత్మ. ఎక్కడికి పరుగెత్తుకొని పోతున్నదీ తెలియదు. "దేవదూత రూపంలో ఉన్న దెయ్యం. . ఐతే యీ నరకంలో నేనెందుకు ఉండటం" అని కూడా అనుకుంది.

ఒకరి బాధనుచూచి, ఆనందాన్ని పొందే ఆదెయ్యం వద్దనుంచి పరుగెత్తుకుపోయి,ఆత్మ ఒక పెద్ద నీటి ప్రవాహం ఒడ్డున ఆగిపోయింది. నీరు దూరంగా ఉన్న మంచు తెరలవరకువ్యాపించి ఉంది. మొదటి సారిగా తనవంటి ఆత్మలు అక్కడ కనిపించాయ్. . . .మానవ శరీరాలను వదలివచ్చిన ఆత్మలు ఇంకా అక్కడికి చేరుకుంటున్నాయ్. . . . అవి కనపడీ కనపడని నీడలు. . . . తనలాగే నిస్సహాయతతో, అక్కడికి. . . ఆనీటి ఒడ్డుకు చేరుకుని తమకు ముందు సంభవించబోయే దాని కోసం ఎదురు చూస్తున్నాయ్....

ఆమంచు తెరలలో అక్కడ నిలబడి ఆశ్చర్యపోతూండగా ఒక పడవ ఆనీటి ప్రవాహంలో వారిదగ్గరకువచ్చింది. ఆపడవ తెడ్లు. నీటిమీద పడుతున్నా ఒక్క అల కూడా లేవటం లేదు. తీరంమీదకు ఏం చప్పుడూ లేకుండా ఆపడవ చేరుకుంది.ఆపడవ రేవుకు చేరుతున్న కొద్దీ, ఆత్మదాని దగ్గరకు యిష్టంలేక పోయినా ఆకర్షింపబడుతూంది. నెమ్మదిగాతీరం వెంబడేనడిచి ఆపడవను చేరుకుందిఆత్మ. ఇష్టం ఉన్నా లేకపోయినా ఆనీటిప్రవాహాన్ని తను దటాలి.దానిని దాటిన తర్వాత తన అదృష్టంలో ఏంవ్రాసిపెట్టి ఉందో అని అనుకుంటూ ఆత్మ ఒక్కసారిగా వణికి పోయింది. ఛాయలాగకన్పిస్తున్న ఆపడవ... ఎప్పుడు చేయని దాని తెడ్లు ఆ పడవ తనను తన పురాకృత కర్మలను సంజాయిషీచెప్పుకో వలసిన ప్రదేశానికి తీసుకు పోతుందనటంలో సందేహంలేదు.

న్యాయ నిర్ణయ స్థానానికి పోతున్నది తన్నకేదేకాదు. పడవ తీరాన్ని అంటుకుందో లేదో నాలుగు వైపులనుంచి, కనపడీ కనపడని ఛాయలు వచ్చి ఆపడవలో ఎక్కాయ్.. అందులో కొన్ని తమ భవిష్యత్తును తలచుకుని ఏం జరుగుతుందోనని భయపడి పోతున్నాయ్.. తమకు తప్పకుండా బహుమతిదొరుకుతుందనేధైర్యంతో, కొన్ని ప్రశాంతంగా ఉన్నాయ్. . . అటువంటివాటిల్లో ఒకస్త్రీ ఆకారం కూడాఉంది. మానవ జీవితంలో ఆ ఆకారం కృంగి కృషించి పోయినట్లై ఉంటుంది. కాని మరణావేదనలు గడిచిన తర్వాత ఆమె మొగం అసంతృప్తి, ఆశలతో యిప్పుడుతేజరిల్లుతోంది. నిశ్శబ్దమైనతెడ్లు, పడవను నీటిలోపలికి నెట్టిన తర్వాత కొంచెం సేపటికి మహారాజు ఆత్మ. ఆస్త్రీ ఆకృతిని ఈర్ష్యగా చూసింది.ఆమె నమ్మకం,ఆమె ప్రశాంతతను చూసి ఆశ్చర్య పోతోంది. ఈలోగా ఆస్త్రీ ఆకృతి, పక్కకు తిర్గి చూసింది. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయ్.

"నువ్వా. . .నీవు. .రాజువా?" ఆమె ఒక్కసారిగా అరచింది. ముడుతలుపడిన ఆముదుసలి మొగం ఎవరిదో,మహారాజుకు గుర్తులేదు.మానవ లోకంలో తన జీవితంలో ఎన్నడూ చూచినట్లు జ్ఞాపకం లేదు. ఆమె తన బుజాలమీద కప్పుకున్న శాలువ, సంపదను సూచించటం లేదు. శరీరాన్ని బట్టి చూస్తే, ఆమె, మహారాజు వీధుల వెంట పోతున్నప్పుడు సంతోషంతో,— ఆహ్వానిస్తూ కేకలుపెట్టే వర్గీయుల తరగతికి చెందిన దానిలా కనపడటంలేదు ఆమె స్థాయి. వంశోన్నతి, తనకు సన్నిహితులైన వారిలోచేరిన దానిలా చేస్తుందా అంటే అందుకు ఆస్కారం కూడా లేకుండా పోయింది. ఏమైనా పాత అలవాటు కొద్దీ ఆమెను పలుకరించ బోయాడు. కాని ఒక్కసారిగా నవ్వి ఆమె అతన్ని ఆపుచేసింది.. "నీవూ నేనూ ఒక రోజునే మనం చేసిన పనులకు సంజాయిషీ చెప్పుకోవాలన్నమాట... ఆరోజు సమీపింప జేసినందుకు, దేవుడికి నా— కృతజ్ఞత" అంది.

ప్రశాంతంగా ఉన్న ఆమె మొగం ఒక్కసారిగా మారిపోయింది. ఆమెవైపు వెర్రిగా చూశాడు. ఆమె తనచేతి వేలితో అతన్ని ఉద్దేశించి చెప్తోంది..ఆవ్రేలు కోపం వల్ల వణుకుతోంది. ఆమెకళ్ళల్లో అసహ్యం వ్యక్తమవుతోంది.

"ఎవరివి...నువ్వెవరివి?" ఒక్కొక్కమాటే పలుకుతూ ఆమెనడిగాడు.

"ఎవరినా?" అతన్ని వెక్కిరిస్తూ జవాబిచ్చింది "నీ దెయ్యాలైన పాలకులలో ఒకతెను . . నువ్వు తెలుసుకోవలసిందంతే ......మహారాజా నాపేరు చెప్పినా నీకేం తెలుస్తుంది గనుక...... నీ ప్ర జా నీ కం లో ఒ క తె ను . . . నువ్వు పరిపాలించమని అప్పగించిన ప్రజానీకంలో లక్షలాది జనంలో కాయకష్టంచేసే బ్రతకమని నిర్దేశించ బడిన ఒక స్త్రీని. నీ దృష్టిలో నేను సామాన్యురాలినే. . . కాని నా మంచి మారు నేను


# రాఘవ టుటోరియల్ కాలేజి

[ స్థాపితము 1938 ] గవర్నరుపేట, **విజయవాడ-2.**

ప్రారంభము : **15-5-60** అడ్మిషన్సు జరుగుచున్నవి.

ఈ క్రింది పరీక్షలకు తర్ఫీదు ఇవ్వబడును.

1. ప్రీయూనివర్సిటీ 2. యస్. యస్. యల్. సి. 3. మెట్రిక్ 4. మెట్రిక్ (జూనియర్, సబ్‌జూనియర్ అండ్ ప్రీ సబ్‌జూనియర్) 5. హైస్కూల్సులో చదువు యస్. యస్. యల్. సి. విద్యార్థుల క్లాసులు 6. రాత్రి తరగతులు.

ఉపాధ్యాయవర్గము: 1. పి.వి.ఆనందరావుగారు (ప్రిన్సిపాల్), 2. పిలకపూడి వెంకటేశ్వర శర్మగారు (రిటైర్డు తెలుగు పండిట్), 3. పాతూరి సూర్యనారాయణగారు. బి. ఏ., బి.ఇడి.(రిటైర్డు),4. వి. రామమోహనరావుగారు యం.ఏ., 5. విద్వాన్ యం.పి.ఆర్. కృష్ణశర్మగారు, బి. ఓ. యల్., 6. పి. వి. సత్యనారాయణగారు, 7. పువ్వాడ సుబ్బారావుగారు, 8. యం. పాపారావుగారు బి.యస్.సి., ఇంకా యం.ఏ.లు, యం.యస్.సి.లు గలరు.

**N.B:** ఆంగ్లభాష వ్యాకరణయుక్తముగా బోధింపబడును.

**పి. వి. ఆనందరావు,** ప్రిన్సిపాల్.

కానుకలను స్వీకరించారు. ఒకటికాదు.....మూడు నేను యివ్వగలిగిన వాటిలో గొప్పది. బలిష్టులైన నాముగ్గురు కొడుకులు.... ముగ్గురు కొడుకులు పుట్టారు.. వాళ్ళని పెంచి పెద్ద వాళ్ళను చేశాను. నీకోసం వాళ్ళను వినియోగించుకుని.. యుద్ధాలకు పంపి, జయాన్ని సాధించుకొమ్మని, వారిని నీకు వప్పగించాను. నీ దిగ్విజయాల నుంచివాళ్ళల్లో ఒక్కరైనా తిర్గి రాలేదు. సైనికులుగా వాళ్ళను తీసుకున్నావ్.. వాళ్ళల్లో చివరివాడు పసివాడు. ఒంటరిగా నీకోసం చనిపోయారు. నీకీర్తి కోసం నీసామ్రాజ్య విస్తరణకోసం, నాయిల్లు గుల్లయింది...శూన్యమయింది. నీవు...'వెక్కిరిస్తూ' అట్టు (వేలుపెట్టి చూపుతూ అన్నలంది" "నీకు ఫలితం దక్కింది—నీనేరుపు పగశోపోయి.. శత్రువులు, దిగ్విజయాల కీర్తి, యుద్ధం నుంచి జయంతో తిరిగి రాగానే, ప్రజలు నీకు స్వాగతం చెప్తూ జేజేలు కొట్టారు కాని.. నాకు మిగిలిందల్లా, ముగ్గురు మరణించిన కొడుకులు"

జవాబు కోసం ఆమె నిరీక్షించింది. కాని యుద్ధోన్మాదయిన మహారాజు ఆత్మ జవాబివ్వ లేదు నిరుత్తరుడై,మూగగా ఉండిపోయాడు.

అతన్ని నిందించింది ముగ్గురు కొడుకులను పోగొట్టుకున్నతల్లి ఒక్కతే కాదు. ఆమె వెనుక ఆమాటలన్నీ నిజం అన్నట్టుగా అటు ఆత్మకూడా ఘోషించింది. జీవితం చివరి రోజుల్లో రోగంతో తీసుకుంటున్నప్పుడు, ఎవరికీ చెప్పకుండా యీ బాధతోనే నిద్రలేకుండా ఎన్నో రాత్రులు గడి పాడు. మృత్యువు అతన్ని రాజరికాన్నుంచి వేరు చేసింది. తన దిగ్విజయాలకు పాటుబడినవారిలో యీవిధంగా సమాగమాన్ని కలుగజేసింది కూడా.. చివరికి ఏభయంతో సతమత మయ్యాడో, అదే ప్రత్యక్షమయింది. తనకోసం త్యాగం చేసిన వారిలో యీస్త్రీ ఒకామె....

"సంతోషంగా ఉంది. . .ఈరోజంటే నాకు పరమానందంగా ఉంది" అంది ఆమె........ "ఈరోజునే నాకష్టాలన్నీ తీరుతాయ్...నా ఒంటరి తనం ఆఖరయింది. నాకొడుకులు నాకు తిరిగి దొరుకుతారు. స్వర్గం...దేవుడితో న్యాయమున్నది ఉంటే, ఈ రోజునే, దేవుని ఎదుట విచారణలో నిలబడితే నాకుమారులు బలికొన్న నీవు నీమహత్కృత్యాలను వంజాయిషీ చెప్పుకుంటావ్.... నీ వల్ల జరిగిన రక్తపాతం.... నాశనం చేసిన గృహాలు...పగిలిన హృదయాలు.. వీటికీ నీవు సమాధానం చెప్పాలి. యుద్ధాలకోసం పరి తపించిన మహారాజా...జీవించి ఉండగా నీవుమాకు జరిపిన న్యాయమే నీకు యిక్కడ దొరుకుతుంది"

ఏం చెప్పటానికి తోచక, మాట్లాడకుండా ఊరుకున్నాడు.ఆమె అన్న ప్రతిమాటకూ అతని హృదయం "అవునన్నట్టుగా"సమాధానం యిచ్చింది. హృదయపూర్వకంగా దయ చూపమని అర్థించటానికికూడా ఆస్కారం లేనట్లు తోచింది. అతను చేసిన పాపాలు క్షమించటానికి కూడా వీలులేనట్టుగా ఉన్నాయ్. గతంలో, తను కాల పరిమితి పూర్తికాకుండానే చనిపోయిన వేలాది యువకులు యీరోజున దేవుని ముందు విచార ణలో తనను దోషి అని నిందిస్తున్నట్టుతోచింది వాళ్ళమొగాలను తను ఎలా చూడ గలడు?

జీవితాలను నాశనం చేసిన తను వారికేం సమాధానం యివ్వగలడు?

ఆ స్త్రీఆకారం అతనిచెవిలో 'చూడు', అంది. "మనం తీరానికి చేరుకుంటున్నాం. వాళ్ళంతా నీకోసం ఎదురు చూస్తున్నారు."

ఆ దృశ్యం చూడకుండా వుందామనుకున్నాడు. కానీ తన కళ్ళను అటువైపు తిప్పకుండా ఉండలేక పోయాడు. చెవిలో చెప్పటంతోనే, వంగివున్న వాడల్లా లేచి, ఆమె చూపించిన దిక్కు వైపుగా చూశాడు. మొదట్లో మసకగా తీరంకనుపించింది. ప్రాభాత వెలుతురు లాంటిది నీటిమీదున్న పొగమంచు దూరంగానెట్టివేస్తోంది. పడవతీరాన్ని సమీపించినకొద్దీ, వెలుతురు ఎక్కువ రావడంతో తీరంమీద వేలకొలది మంది జనం కనుపించారు. వాళ్ళంతా కదలకుండా బుజాలు ఒకదానితో ఒకటి ఆనుకుని సైనిక పటాలంలాగా నిలబడి వున్నారు. ఆ సైనిక సమూహం చూసి, యిది వరలో మహారాజైన అతను భయంతోని ఒణికి పోయాడు, హంతకులలో తను ప్రముఖుడయినట్టుగా తనకు భరించరాని శిక్ష విధించబడుతుందని విలపించాడు. ఆ సైనికులు తను జీవించి వున్నప్పటి సైనికుల మాదిరిగానే దుస్తులు ధరించి, బారులు తీర్చి నిలబడి వున్నారు. వాళ్ళందరూ తనకోసం, తనశత్రువుల తరుఫున యుద్ధంచేసి, చనిపోయినవాళ్ళే! ఆత్మలు సంచరించే యీ లోక ములో వాళ్ళ విరోధాల్ని మరిచిపోయి, ఒకరి ప్రక్క మరొకరు నిలబడి వున్నారు. సైనికులు లేగని ట్టుగా చనిపోయినవ్యక్తి మరొక చనిపోయిన వ్యక్తి ప్రక్కన ఆజ్ఞలకోసం ఎదురు చూస్తున్నట్టుగా


## ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం.

గవర్నమెంటుచే బి. ఇ., డిగ్రీకు సమానముగా రికగ్నయిజు చేయబడిన ఎ. ఎం. ఐ. ఇ., స్టూడెంట్‌షిప్, సెక్షన్ ఎ. బి. పరీక్షలకు సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్, కెమికల్, టెలీ కమ్యూనికేషన్స్ (రేడియో) ఇంజనీరింగు శాఖలలో ఇరవైమంది ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే చదివించబడుచూ దేశమంతటిలో హెచ్చు పరీక్షా ఫలితములు పొందుచున్న సుప్రసిద్ధసంస్థ! పి.యు.సి., ఇంటర్ (లేక సమానార్హత) బి.ఎ., బి.ఎస్.సి., లకు 4, 3, 2, సం.ల కోర్సులుగలవు. అప్రెంటిస్‌షిప్, లెబరేటరి, వర్క్‌షాప్, ట్రైనింగులతో సహా శ్రేష్టమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి ప్రిన్సిపాల్‌కు పంపండి.

ప్రొఫెసర్: డి. ఆర్. చౌబాల్, బి.ఎ. (ఆనర్సు), బి. ఎస్. సి., బి. ఇ., ఎ.ఎం.ఐ.ఇ., ఎం. ఐ. స్ట్రక్ట్, ఇ. (లండన్).

ప్రొఫెసర్: ఎ. నరసింగరావు, బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ., (ఇండియా).

ప్రొఫెసర్: పి. హనుమంతరావు, బి. ఇ., సి. ఇ. (ఆనర్సు).

ప్రొఫెసర్: ఎస్. లక్ష్మీనారాయణ, బి. ఇ.(ఆనర్సు), ఎ. ఎం. ఐ. ఇ., (ఇండియా). ఎం. ఎ..ఎస్. సి. ఇ., (అమెరికా). ఎ. ఎం. ఎస్. ఎస్. పి.యి (ఇండియా)

ప్రొఫెసర్: ఎ. ఎ. టి. స్వామి, బి.ఎ., ఎం.ఎస్.సి., ఎ. ఐ. ఎస్. ఇ., డి. టౌన్ ప్లానింగ్.

ప్రొఫెసర్: ఎస్. శ్రీనివాసరావు, ఎం. ఎ., ఎల్. టి.

శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి, బి. ఎస్. సి., డి. ఎం. ఎ. టి., జి. ఎం. ఎ. ఇ., ఎం. ఎస్. ఎ. ఇ. (అమెరికా).

శ్రీ కె. రాఘవరావు, బి. ఎస్. సి., జి. ఎం. ఎ. ఇ. (ఇండియా).

శ్రీ టి. ఎస్. నారాయణ, బి. ఎస్. సి., డి. ఎం. ఐ. టి.(ఎలెక్ట్రానిక్సు).

శ్రీ ఎం. ఆంజనేయశాస్త్రి, బి. ఎస్. సి., ఎం. ఎ.

శ్రీ టి. రామమోహనరావు, ఎం. ఎ., ఎం.ఎస్. సి.,

శ్రీ ఎస్. ఆర్. రాజరత్నం, ఎం. ఎ., ఎల్. టి.

శ్రీ ఎ. రామమూర్తి, ఎం. ఎస్. సి.,

శ్రీ ఇ. వి. ఎం. కృష్ణమాచార్యులు, ఎం. ఎ.

శ్రీ హెచ్. కృష్ణస్వామి, బి. ఎ.

శ్రీ ఎస్. కె. ఎం. ప్రసాద్, బి. ఎ., (ఆనర్సు)

శ్రీ ఎం. సూర్యప్రకాశరావు.

ఎన్. టి. జ్ఞానప్రకాశం, బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ.
ప్రిన్సిపాల్.

ఉన్నారు. వేలకొలది ఆ మృతసైనికులు తమ యుద్ధ ప్రభువుకోసం ఎదురు చూస్తున్నారు.

దగ్గర తిరాన్ని చేరగానే, ఆ స్త్రీ "నా కొడుకులు నాకు దొరికారు... మళ్ళీ నాకు వచ్చారు" అంది.

యుద్ధప్రభువు ఆ మాటలు వినలేదు. ఆ మృతుల ముందు మోకాళ్ళమీద మోకరిల్లాడు. వాళ్ళను చూడకుండా ఉండాలని కళ్ళు మూసుకుని ప్రార్థించటం మొదలు పెట్టాడు. "భావంటూ యింకా ఏమైనా వుందా... ఆత్మ నివసించే చోటు యీ అవమానం కంటే ప్రశాంతమయిన, క్షమతో కూడిన చావు మంచిది. అదే నాకు ప్రసాదించు."

"క్షమించమంటూ అతను దీనంగా పిలిచిన్నప్పుడు సమయంలో ఎన్నో స్వరాలు అతనికి స్వాగతం పలికాయి. సిగ్గుతో కృంగిపోయిన అతన్ని వేలకొలది చేతులు పట్టుకుని పైకి లేవదీశాయ్. చనిపోయిన సైనికుల ఆత్మలు స్నేహపూర్వకంగా అతని వైపు చేతులు చాచాయ్. వాటి మొగాలలో చిరునవ్వు తాండవిస్తోంది. తన సైనికుల సమూహంలో ఉన్నప్పటి దుస్తులనే అవి తొడుక్కుని వున్నాయ్ కూడా. ... "నే నెవరో వీళ్ళకు సరిగా తెలియదనుకుంటా" అనుకున్నాడు అతను ... పాత అలవాటు ప్రకారం తన సైనికులకు జీవించి ఉన్నప్పుడు ఆజ్ఞాపించి నట్లుగానే మహారాజు హోదాతో "సరిగా నిలబడండి" అని అన్నాడు.

"వెనక్కి నిలబడండి" ఆ మాటకే స్త్రీ ఆకృతి కూడా పలికింది.

"భామిని! ఎవరి ఏపిన యీకాలంలో, ఆయనేం గుర్తుపట్టటానికి వీలులేనంతగా మారిపోయాడా? యుద్ధోన్మాదైన మహారాజు... నర హంతకుడు... నాచిన్ని బాబూ..." ఆమె చేతులు ఒణికాయి. మొహమాటంగా ఉన్నాయ్ "నాయనా. ఈయన యింకెవరికి నువ్వు ఏమివాడివే బాబూ" అంది.

ఆ కుర్రవాడి ఛాయ తల అడ్డంగా ఆడించి, ప్రేమగా చూస్తూ చెప్పింది "అందుకే ఆయనకు నేను కృతజ్ఞుణ్ణి... అమ్మా ఆయనకు నా ధన్యవాదాలు" సమాధానం చెప్పింది.

"అభినందిస్తున్నావా?" ఆమె ఒక్కసారిగా అరచింది "ఆయనే నీనెత్తురు చిందింప చేశాడు"

"ఇది స్వర్గం" అంటూ ఆ కుర్రవాని ఆకృతి తల ఆడించింది. "ఇదే స్వర్గం" అంటూ మృతులైన ఆ సైనిక సమూహం అంతా ఘోషించింది.

స్త్రీ ఆకృతి, నవ్వుతూన్న ఆ సైనికుల ఆత్మల మొగాలను వెర్రిగా చూడటం ప్రారంభించింది.

ఆఖరికి "ఏమంటున్నావ్... నాయనా" అంది... ఇది స్వర్గమా ఐతేనేం... యుద్ధాలు తెచ్చిపెట్టినవాడి పాపానికి దీనికి ఏం సంబంధం" అని అడిగింది.

"స్వర్గం..." ఆ కుర్రవాడి ఆకారం సమాధానం చెప్పింది, "ఇక్కడ ఉండటమే మంచిది.. శారీరకంగా యిక్కడ ఏం బాధలేదు. ఆత్మసంబంధ కష్టాలు లేవు... రోగం, ఆకలి, పిచ్చితనం, విరోధం, విద్రోహం, మూర్ఖత్వం యిలాంటి బాధలు యిక్కడ ఏ జంతువులకు మానవులకీ ఉండవు. నాయనమ్మ ఏం భయం లేదు. యుద్ధనంతో దృఢంగా ఉన్నప్పుడే మాకు యీబాధలు తప్పిపోయాయ్... తర్వాత కాలంలో యితరులు పడిన కష్టాలనుంచి మాకు ముక్తి ముందే లభించింది. ఆ విధంగా మాకు విముక్తి కలిగించిన వ్యక్తిపట్ల కృతజ్ఞులుగా ఉన్నట్టు తయారవమంటావా? ఇక్కడ యీసుఖాన్ని అనుభవిస్తూ చనిపోయిన వాళ్ళని చూసినావా? జీవించి ఉన్న వాళ్ళనుచూసి మేం జాలిపడతాం... ఏమానవ వ్యక్తికైనా జంతువుకైనా చావుకంటె వేరే అదృష్టం లేదన్న మా అభిప్రాయంతో కొంత కాలం యిక్కడ ఉంటే నీవుకూడా అంగీకరిస్తావ్"

"అవును" అంటూ ఆ మృతసైనికబృందం ప్రతిధ్వనించింది.

ఇదంతా చూసేటప్పటికి యుద్ధప్రభువు తల దిమ్మెక్కి, ఏమీమాట్లాడకుండా ఊరుకున్నాడు. దేవదూత, మనుషుల్ని జంతువుల్ని తన ఆహారంకోసం కుందేలును చంపిన దృశ్యాన్ని చూసి ఎందుకు ఆనందించింది. యిప్పుడు ఆయనకు అర్థమయింది. మృత్యువును చూసి సంతోషించిందనే కారణంవల్ల దేవదూతను, దెయ్యంగా పరిగణించాడు.

"తప్పకుండా అంతే" అన్నారు ఆమృతులంతా. ధర్మకార్యాలు చాలావరకు అలాగే ఉంటాయ్.

మాజీ మహారాజును వెంటబెట్టుకొని స్వర్గం అంతా చూపించారు. తను స్వర్గంలో ఉండదగిన వాడిని కాదంటూ, మహారాజు అంటూనే ఉన్నాడు. సైనికుల ఆత్మలు ఆయనకు వివరించి చెప్పాయ్... "యోగ్యులైన వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు.. ప్రమాద వశాత్తూ చేసినా మాకు ఘనంగా చేశారు... అందుకని మీరు మాతో ఉండదగినవారు" సైనికుల ఆత్మలు యుద్ధప్రభువును యిచ్చిన సుస్వాగతం స్త్రీ ఆకృతికి మొదట్లో నచ్చలేదు. "చనిపోవటం కంటె వేరే అదృష్టం లేదు" అన్న నిజాన్ని ఆమె కూడా ఒప్పుకుంది. "ఏమైనా... ఆయన ఘోరపాపం చేశాడు" స్త్రీ ఆకృతి గొణిగింది.

"ఏనమూ అంతే" అన్నారు తక్కిన మృతులంతా....

★


★ జాగృతి కథానికల పోటీలు ★

ఈ ఏడు దీపావళికి జరుగనున్నాయి.

1. సాంఘిక కథానికలకు రు. 50, 30, 20 లు బహుమతులు.
2. చరిత్ర లేదా పురాణేతిహాసాది ప్రాచీన సాహిత్యంనుండి స్వీకరించబడ్డ ఉత్తమ కథకు మరొక బహుమతి రు. 25 లు.

కథలు చేరడానికి ఆఖరుతేది 25-8-60

ఇప్పటినుండే పంపవచ్చు. గెలుపొందిన కథలు జాగృతి దీపావళి ప్రత్యేక సంచికలో ప్రకటింపబడుతాయి.

వివరాలకు: సంపాదకులు, జాగృతి, పోస్టుబాక్సు నెం. 394, విజయవాడ—2.



స్థాపితము 1920
రెడ్డి అండ్ కో (రిజిష్టర్డ్)
గోపాలపురం తూ.గో. జిల్లా
మావద్ద శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
మేహవాడ బొల్లి సవామేహచర్మ, సుఖ వ్యాధులకు
గ్యారంటీ చికిత్స
కట్లాగు సలహా ఉచితము.